క్లుప్తంగా

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



సన్న బియ్యంతో వండిన భోజనాన్ని తింటున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం గుడిపల్లి మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రాంభించి మాట్లాడారు. సన్న బియ్యం పంపిణీ పేదలకు వరంలాంటిదన్నారు. అనంతరంసన్నబియ్యంతో వండిన ఆహారాన్ని గ్రామస్తులతో కలిసి తిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెమినార్‌ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో పార్లమెంటరీ నియోజకవర్గ పునర్ వ్యవస్థీకరణ దక్షణ భారత భవిష్యత్‌పై సోమవారం నిర్వహించే సెమినార్‌ను విజయవంతం చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్ కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని బేగంపేట్ హోటల్ టూరిజం ప్లాజాలో ఈ సెమినార్ నిర్వమిస్తున్నట్లు పేర్కొన్నారు. డి లిమిటేషన్ వలన దక్షణాది రాష్ట్రాల పార్లమెంటు స్థానాలు చాల వరకు తగ్గుతాయని, ఉత్తరాది రాష్ట్రాలకు ప్రాతినిద్యం మరింత పెరుగుతుందన్నారు. ఈ సెమినార్‌ను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు, మేధావులు, ప్రజా సంఘాల నేతలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

దుబ్బతండాలో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పాస్టర్ హన్యానాయక్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని దుబ్బతండా వద్ద గల విశ్వాసా పరిచర్య ప్రార్థన మందిరం వద్ద ఆదివారం ధీరావత బోడమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుమారులు పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ వరకు ఈ చలివేంద్రాన్ని నడపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ రమాబాయిలతో పాటు పాల్గొన్నారు.

జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పాల్గొన్న కేవీపీఎస్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : పేదలకు మెరుగైన వైద్యం అందినప్పుడే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున అన్నారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వరయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వినోభానగర్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమాజంలో పేదలు అనేక రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్నారని పేదలకు మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని సూచించారు. అనంతరం రోగులను పరిక్షించి మందులను అందజేశారు. అంబేడ్కర్ సూచించిన మార్గాన్ని నేటి యువత ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డబ్బికార్ మల్లేష్, డాక్టర్ రాజు, వెంకటేశ్వర్లు, రవినాక్, రవి, ఫౌండేషన్ అధ్యక్షులు మల్లయ్య, సత్యం, సందీప్, మట్టయ్య, వసంత, మమత పాల్గొన్నారు.

అన్నిరకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మిర్యాలగూడ : రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకోని మాట్లాడారు. ఈ సీజన్‌లో ఆయకట్టులో రైతులు అత్యధికంగా సన్న రకం ధాన్యాన్ని పండించారని ధాన్యం కొనుగోలు చేయడంలో మిల్లర్లు సాకులు చూపి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించినా మిల్లర్లు పట్టించుకోవడం లేదన్నారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి గోవర్ధని పాల్గొన్నారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భక్తుల కోసం అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

\- సాక్షి, నెట్‌వర్క్



మిర్యాలగూడ : స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



దేవరకొండ : శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



దిండి : సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



మిర్యాలగూడ టౌన్ : గణేశ్ మార్కెట్‌లో తాళిబొట్టు చూపుతున్న పురోహితుడు





హాలియా : కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, భక్తులు



మిర్యాలగూడ టౌన్ : శ్రీసాయిదత్తాత్రమంలో..



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : సీతారాముడు, లక్ష్మణ, లవకుశ వేషధారణలో చిన్నారులు



కొండమల్లేపల్లి : కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే బాలునాయక్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకుడు



చింతపల్లి : గొల్లపల్లిలో..



త్రిపురారం : శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయంలో..



పెద్దవూర : సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు



నిడమనూరు : శాఖాపురంలో..



పెద్దవూర : వెల్మగూడెంలో ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న డీవీఎన్‌రెడ్డి



అడవిదేవులపల్లి : విగ్రహాలను మండపం వద్దకు తీసుకువస్తున్న రాయల్ యూత్ సభ్యులు



దేవరకొండ : పాత రామాలయంలో..



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు



చింతపల్లి : మాల్ వెంకటేశ్వరనగర్‌లో..



గుర్రంపోడులో..



నాగార్జునసాగర్ : పైలాన్‌కాలనీలో..



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కల్యాణానికి హాజరైన భక్తులు



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : స్వామి వారికి ముత్యాలతలంబ్రాలు కల్యాణ మండపం వద్దకు తీసుకువస్తున్న ఆలయ చైర్మన్ నాగిరెడ్డి దంపతులు



నిడమనూరు : రామాలయంలో..

సీతారాముల ఇత్తడి విగ్రహాల బహూకరణ



ఇత్తడి విగ్రహాలను అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మాడుగులపల్లి : మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా మాజీ సర్పంచ్ ఎరెడ్ల పెద్ద రామచంద్రారెడ్డి రాములమ్మల /జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి కోటమ్మ దంపతులు ఆదివారం స్వామివారి ఇత్తడి విగ్రహాలను అందజేసి మాట్లాడారు. ఇత్తడి విగ్రహాలతో పాటు కనకదుర్గ ఆలయంలో దుర్గామాతకు నక్షత్ర హారంతో పాటు ఆంజనేయస్వామి ఆలయంలో ఇత్తడి కుందులు, గంట హారతి, గిన్నెలతో పాటు పూజా సామగ్రిని అందజేశారు. అనంతరం శ్రీరామనవమి వేడుకల్లో వారు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంగా యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకుల పురుషోత్తంరెడ్డి, గౌని నిరంజన్, నరసింహ పాల్గొన్నారు.

సన్నబియ్యం సద్వినియోగం చేసుకోవాలి



చందంపేట : సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న శ్రీశైలం యాదవ్

చందంపేట : రేషన్‌కార్డుదారులు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్ అన్నారు. ఆదివారం నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వారెడ్డి, గడ్డం వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, డీలర్ వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంకాళమ్మ జాతర ప్రారంభం



కంకాళమ్మ తల్లి

పెద్దవూర : మండలంలోని రామన్నగూడెం గ్రామంలో కొలువై ఉన్న గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే కంకాళమ్మ తల్లి దేవత జాతర ఆదివారం ప్రారంభమైంది. ఈ జాతరకు జిల్లానుంచే కాక మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి లారీలు, టూరిస్టు బస్సులు, ఆటోలలో తరలివచ్చి గుడారాలు వేసుకుని దేవాలయ పరిసరాలలో ఉన్నారు. వీరంతా సోమవారం వేకువజామున దేవతకు దున్నపోతులను బలియిచ్చే కార్యక్రమానికి తిలకించనున్నారు. భక్తులు తమ కోర్కెలు తీర్చుకునేందుకు యాటలను, దున్నలను దేవతలకు బలియిస్తారు. గిరిజన భక్తులు దేవతలకు బెల్లం, రొట్టెలను, పరమాన్నంలను దేవతలకు సమర్పించి యా గాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

ధాన్యం కొనుగోలుతో రైతులకు మేలు



ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు: సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుతో రైతులకు ఎంతో మేలు అని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నాఉ. ఆదివారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నధాన్యం సాగుతో ప్రజాపంపిణీతో ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందుతున్నాయన్నారు. ధాన్యం కొనుగోలుతో సహకార సంఘాలు బలోపేతమవుతున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు గ్రేడ్–ఏ రూ.2320లు, దొడ్డు రకం ధాన్యానికి రూ.2300 లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, సహకార సంఘం చైర్మన్ వి.అంజయ్య, కాంగ్రెస్ నాయకులు నందికొండ మట్టారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి చందర్ రావు పాల్గొన్నారు.

జాబ్‌మేళాతో నిరుద్యోగ యువతకు ఉపాధి

హాలియా : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువతేజం మెగా జాబ్ మేళాలో సాగర్ నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు రావడం సంతోషించదగ్గ విషయమని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఈనెల 5న జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నల్లగొండలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన యువతేజం మెగా జాబ్ మేళాలో సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నిరుద్యోగులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన పలువురికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి నియామక పత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ జనార్దన్ గౌడ్, ఎస్ఐలు సతీష్‌రెడ్డి, ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న బహుజన ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలో డివిజన్ బహుజన ఉపాధ్యా య బృందం ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బహుజన ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ సామాజికంగా, వెనుకబడిన ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానన్నారు. శాసనమండలిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండలిలో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎంఈఓ బాలాజీనాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుగులోతు గోపి, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేషన్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్ నాయక్, సీపీఎస్ జిల్లా అధ్యక్షులు యాకోబ్, నాయకులు ఉన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

చింతపల్లి : మండల కేంద్రంలో బీజేపీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ముస్లింలకు వక్ బోర్డ్ సవరణ బిల్లు వరంలాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గార్లపాటి జితేందర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్, సివర్ల రమేష్, కుక్కుట రామకృష్ణ, వెన్నం శేఖర్, కుందేళ్ళ చెన్నయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ



రణదివే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాడుతుందని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. బీటీ రణదివే 35వ వర్ధంతి సందర్భంగా సివిల్ సప్లయ్ గోదాం వద్ద ఆదివారం రణదీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకుడిగా, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడిగా బీటీ రణదీవ్ అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనిన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సీఐటీయూ జిల్లా నాయకులు గుణగంటి రామచంద్రన్, సీపీఎం మండల కార్యదర్శి ముడావత్ రవినాయక్, నాయకులు వెంకట్‌రెడ్డి, అంజన్ రావు, బాలయ్య, వెంకటేశ్వర్‌రావు, మట్టయ్య, అంజయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



దేవరకొండ : బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



వేములపల్లి : బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా వార్డులో బీజేపీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, నరేందర్‌రెడ్డి, నక్క వెంకటేశ్వర్లు, నేతాళ్ల వెంకటేష్, ఇడెం రవి,గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, సహదేవ్, హరి, ఫణి, శంకర్, చంద్వీర్, తదితరులున్నారు.

చింతపల్లి :మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేశ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాములు, రమేష్ యాదవ్, లింగంపల్లి చంద్ర పకాష్, శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, గజ అభినవ్, శివకుమార్ పాల్గొన్నారు.

నిడమనూరు : భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం నిడమనూరులో ఘనంగా నిర్వహించారు. మండలపార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఇన్‌చార్జ్ అధ్యక్షుడు వై వినీల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి శంకర్, వడ్డే నాగయ్య, బొల్లంపల్లి పవన్, ఎస్సీ రాష్ట్ర మోర్చా నాయకుల పరంగి శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : బీజేపీ 46వ ఆవిర్భావ వేడుకలను మండలంలోని శెట్టిపాలెంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, చిల్లంచర్ల అభి, చిర్ర సాంబమూర్తి, చల్లమల్ల సీతారాం రెడ్డి, అశోక్‌రెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, పెద మాం ప్రసాద్, లవయ్య, మజ్జిగపు రామ్‌రెడ్డి, సతీష్, అనిల్, వెంకటేష్, సాయి, రాంబాబు, రమేష్, రవి, నిఖిల్, సందీప్, మహేష్‌లు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : బీజేపీ 45వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి షేక్ బాబా, బొమ్మకంటి నరసింహా, సైదులు, ఇందిరా, ప్రభాకర్, కృష్ణారెడ్డి, నాగరాజు, దశరథ, సత్యనారాయణరెడ్డి, సైదులు, లక్ష్మణ్, కోటేష్, మహేష్, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెతావత్ లాలునాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బెజవాడ శేఖర్, సాంబశివగౌడ్, శివగౌడ్, వెంకటయ్య, మల్లేష్, జితేందర్, నగేష్, అంజి, భరత్, గోపి, తారయ్య, జహీర్, మల్లేష్, అంజి,లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.